# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పార్వతీ తనయుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. ఉత్సవాల్లో భాగంగా పలుచోట్ల కుంకుమ పూజ కార్యక్రమాలను మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భజనలు, అన్నదాన కార్యక్రమాలు, లడ్డూ వేలంపాటలతో ఏకదంతుడి మండపాలు భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. నిమజ్జన ఘట్టం దగ్గర పడుతుండడంతో భారీ ఊరేగింపు నడుమ వినాయకుడిని గంగమ్మ ఒడికి చేర్చేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. డప్పు దరువులు, మంగళ వాయిద్యాలు, దేవతామూర్తుల ప్రతిమలు వెంటరాగా వినాయకుడు అమ్మ చెంతకు చేరేందుకు రెడీ అవుతున్నాడు. వినాయక మండపాలను పలువురు రాజకీయ ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. -సనత్‌నగర్


బేగంపేట్‌లోని అర్బన్ మనీ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో...


ఓయూలో అన్నదానం..


హనుమాన్ నగర్‌లో గణపతి పూజల్లో పాల్గొన్న భక్తులు


అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హనుమాన్‌నగర్ సంక్షేమ సంఘం నాయకులు


లాలాగూడలోని గణపతి మండపంలో కుంకుమార్చన


ఇందిరానగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి


జెక్‌కాలనీ లక్ష్మీనివాస్‌లో..


మోడల్‌కాలనీలో..


బేగంపేటలో..


సనత్‌నగర్ లింగయ్యనగర్ గణనాథుడి శోభాయాత్రలో వెల్లాల రామ్మోహన్..


పూజలు చేస్తున్న బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామసుందర్‌గౌడ్


రెజిమెంటల్‌బజార్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


సికింద్రాబాద్ గణేష్ టెంపుల్‌లో పూజలు చేస్తున్న మర్రి శశిధర్‌రెడ్డి


బౌద్ధనగర్‌లో విబ్ సన్ ఫార్మసీ సంస్థ అధినేత సుంకు రాంచందర్


మధురానగర్ బీజేపీ కార్యాలయం వద్ద ..


మైలార్‌గడ్డ వినాయక యూత్ కల్చరల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో..

## కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో కిలోల్లో... టమాటా రూ.23, నల్లవంకాయ 55, పొడుగు వంకాయ 40, బెండకాయ 55, పచ్చిమిర్చి 18, బజ్జీమిర్చి 65, క్యాప్సికమ్ 70, పచ్చకాకర 48, పందిరిబీర 55, క్యాబేజీ 15, క్యారెట్ 55, దొండ 35, గుండుబీన్స్ 60, గింజ చిక్కుడు 95, గోకరకాయ 40, కీర 25, దోసకాయ 23, బీట్‌రూట్ 28, ఉల్లిగడ్డ 44, ఆలుగడ్డ 38, చామగడ్డ 40, మొరంగడ్డ 65, కందగడ్డ 65, సొరకాయ 28, పొట్లకాయ 18, అరటికాయ 10, మునగకాయ 5–6, ముల్లంగి 5–6. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## టీపీసీసీ అధ్యక్షుడికి నేతల అభినందనలు



సికింద్రాబాద్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌కు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి వర్మ, కిషన్ రాజ్ చౌహాన్, తిరుపతి , బండ తరుణ్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జెక్‌కాలనీ 'సీనియర్ సిటిజన్స్' ఉదారత



సనత్‌నగర్: జెక్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. ప్రతియేటా సామాజిక సేవ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఐడీఏ బొల్లారంలోని డిజైర్ సొసైటీ వసతి గృహంలోని అనాథ, హెచ్ఐవీ బాధిత చిన్నారుల సహాయార్థం రూ.60,500ల విలువైన వస్తువులను వితరణ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్‌రావు, సెక్రటరీ ఉమామహేశ్వర్‌రావు, సభ్యులు పాండురంగారావు, ఎంఎస్ఆర్ మూర్తి, వేణుగోపాలరావు, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి


కొన్నేళ్ల క్రితం రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన బోర్డు

సనత్‌నగర్: సికింద్రాబాద్ మండల పరిధిలోకి వచ్చే బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని 400 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలంటూ స్థానికులు పలువురు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. పాటిగడ్డలోని సదరు ప్రభుత్వ స్థలంలో డోర్ నెంబర్లు సృష్టించి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదిగా హెచ్చరిస్తూ రెవెన్యూ అధికారులు కొన్నేళ్ల క్రితం బోర్డును కూడా ఏర్పాటుచేశారని గుర్తుచేశారు. ఆ బోర్డును కూడా తొలగించి ఆక్రమణలకు పాల్పడుతున్నారన్నారు. ఆ స్థలాన్ని ప్రజోపయోగార్థం కేటాయిస్తే బాగుంటుందని వారు కోరారు.

## మూలం 'సంత'కు విశేష స్పందన



లాలాపేట: గ్రామ భారతి, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 'మూలం సంత '(లెట్స్ గో బ్యాక్ టు రూట్స్)కు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 60 మంది రైతులు, ఉత్పత్తిదారులు వ్యవసాయాధారిత ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. వనమూలికలతో తయారు చేసిన దవా చాయ్, గానుగ నూనె, గోవు ఆధారిత ఉత్పత్తులు, సేంద్రీయ ఎరువులు, ఆరోగ్యకర మిల్లెట్ ఆహారం, వివిధ రకాలైన విత్తనాలు, చేనేత వస్త్రాలు ఇలా పలురకాలైన వస్తువులను ఈ సంతలో విక్రయానికి అందుబాటులో ఉంచారు. వనవాసి కళ్యాణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు గురువింద రామచంద్రయ్య, సిఎస్ఆర్ ఫౌండేషన్ కృష్ణారెడ్డి, గ్రామభారతి ప్రతినిధులు ఆకుతోట రామారావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కరుణాకర్, రాజమౌళి, మల్లేశం తదితరులున్నారు.

## విశ్వనాథన్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేశ్



కంటోన్మెంట్: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తెలంగాణ వ్యవహారాల కార్యదర్శిగా నియమితులైన విశ్వనాథన్ పెరుమాల్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి, విశ్వనాథన్‌ను సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు ముప్పిడి మధుకర్, బద్దం బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విష సర్పంతో విన్యాసాలు

అడ్డగుట్ట: తార్నాక విజయపురి కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుని ఊరేగింపు శుక్రవారం రాత్రి నిర్వహించారు. అఘోరా వేషధారణ ఉన్న కొందరిని తీసుకొచ్చి కొండ చిలువతో విన్యాసాలు చేయించారు. ప్రజల మధ్యలో ఈ విధంగా విష సర్పంతో విన్యాసాలు చేస్తున్న విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు కొండ చిలువ ను తీసుకొని వెళ్లారు. పాముతో విన్యాసాలు చేస్తున్న వ్యక్తిపై, నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## సందడిగా గాంధీ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం



గాంధీఆస్పత్రి : సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ 70వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు గాంధీ అలుమ్నీ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం సందడిగా జరిగాయి. అలుమ్నీ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇందిరలు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పలువురు వక్తలు మాట్లాడుతు తెలంగాణ వైద్యరంగానికి తమవంతు సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలతోపాటు వైద్యవిద్యార్థులను అన్నివిధాల ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సీపీఆర్, బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్)లపై వేలాది మందికి ఉచిత శిక్షణ అందించామని అలుమ్నీ అసోషియేషన్ చైర్మన్ డాక్టర్ జీఆర్ లింగమూర్తి వివరించారు. గ్లోబల్ అలుమ్నీ(యుఎస్ఏ) సంయుక్త సహకారంతో ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన వైద్యవిద్యార్థులకు గోల్డ్‌మెడల్స్, నిరుపేద వైద్య విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నామన్నారు. కరోన పాండమిక్ సమయంలో రూ.2 కోట్ల విలువైన వైద్య యంత్రాలు, పరికరాలు, మాస్కులు, శానిటైజర్లను తెలంగాణలోని పలు ఆస్పత్రులకు పంపిణీ చేశామన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన 36 మంది విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్, ప్రశంసపత్రాలు, నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. కార్యక్రమంలో అలుమ్నీ ప్రతినిధులు లింగమూర్తి, వెంకటరత్నం,ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్, విజయ్‌రావు, గోపికృష్ణలతోపాటు పలువురు వైద్యులు, పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మతం మారినా రిజర్వేషన్లు మార్చొద్దు..

– హరితప్లాజాలో రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



సనత్‌నగర్: దళిత కులాల్లో జన్మించి మతం మారిన కారణంగా రిజర్వేషన్లు మార్చడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. బేగంపేటలోని హరితప్లాజా హోటల్‌లో సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్లీ (సీఆర్ఐఐ) ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఆర్ఐఐ అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు మధు, రాణి కుముదిని, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్, నేషనల్ క్రిస్టియన్ బోర్డు అధ్యక్షుడు జాన్‌మాస్క్, ప్రొఫెసర్ గాలి వినోద్ తదితరులు హాజరై మాట్లాడారు. దేశంలో ఏ కులానికి లేనివిధంగా దళితులు మతం మారిన వెంటనే వారి రిజర్వేషన్లను తొలగించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతం ఆధారంగా రిజర్వేషన్లు లేవని, ఎవరికి నచ్చిన మతాన్ని వారు స్వతంత్రంగా కొనసాగే అవకాశం ఉందన్నారు. సమావేశంలో బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు ఆల్కా మనోజ్, రాజేశ్వర్, శంకర్‌లూక్, వరంగల్ మాజీ కార్పొరేటర్ బోడ దిన్న, యునైటెడ్ ఇండియన్ క్రిస్టియన్ జేఏసీ నాయకుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫ్రాంక్లిన్ సీజర్ వర్చువల్‌గా మాట్లాడారు.

## గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

చిలకలగూడ : గుర్తుతెలియని మృతదేహాలను స్వాధీనం చేసుకున్న ఘటన సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో జరిగింది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీఆస్పత్రి ప్రాంగణంలోని వెయిటింగ్ హాలు, అవుట్‌పేషెంట్ విభాగ సమీపంలో ఇరువురు అపస్మారక స్థితిలో పడున్నట్లు సెక్యూరిటీ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. కేసులు నమోదు చేసి మహిళ, పురుషుడు మృతదేహాలను మార్చురీలో భద్రపరిచినట్లు ఏఎస్ఐలు సరళ, దివాకర్‌లు తెలిపారు. బంధువులు, కుటుంబసభ్యులు మృతులను గుర్తుపట్టి చిలకలగూడ పోలీసులకు నేరుగా లేదా ఫోన్ నంబరు 040–27853597, 8712661252కు సమాచారం అందించాలని ఎస్ఐ కిషోర్ కోరారు.

## పెద్ద ఎత్తున అన్నదానం



అమీర్‌పేట: వినాయక చవితి వేడుకల్లో భాగంగా అమీర్‌పేటలోని పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. శ్రీరామ్‌నగర్, ఆదిత్యనగర్ ప్రాంతాల్లో దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపాల్లో హోమ పూజలు నిర్వహించారు. కేఎల్ఎన్ పార్కు వాకర్స్ అసోసియేషన్ నాయకులు గణనాథుడిని దర్శించుకున్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



రసూల్‌పురా: గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మండప నిర్వాహకులు హెలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచించారు. తిరుమలగిరి శాస్త్రీనగర్‌లో కాంగ్రెస్ నాయకురాలు నాగినేని సరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో శనివారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నీరజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

అడ్డగుట్ట: గూడ్స్ రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రాత్రి సమయంలో సుమారు 25–30 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తు తెలియని యువకుడు అమ్ముగూడ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నెం. 1లో కావెలరీ బ్యారక్స్ నుంచి సనత్‌నగర్ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు ఆరెంజ్ కలర్ టీ షర్ట్, నలుపు రంగు ట్రాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. కుడి చేతిపై కత్తి బొమ్మ, జే అనే అక్షరం, కుడి చేతి భుజంపై ఎస్ అని, కుడి చేయి అరచేతి కింది భాగంలో ఎస్ అనే ఇంగ్లీష అక్షరం పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు.

## కూన వెంకటేష్‌గౌడ్ మృతి బాధాకరం

సనత్‌నగర్: కూన వెంకటేష్‌గౌడ్ మృతి చాలా బాధాకరమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విచారం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూన వెంకటేష్‌గౌడ్ శుక్రవారం రాత్రి మరణించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శనివారం ఉదయం గాజులరామారంలోని వారి నివాసానికి వెళ్లి కూన వెంకటేష్‌గౌడ్ పార్థివదేహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్‌రాజు, కిషోర్, లక్ష్మీపతి, ఆరీఫ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.


కోట నీలిమ నివాళి..

కూన వెంకటేష్‌గౌడ్ మృతి వార్తను తెలుసుకుని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట నీలిమ ఆయన పార్థీవదేహం వద్ద నివాళులు అర్పించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



మాట్లాడుతున్న సినీనటుడు రాజా

రాంగోపాల్‌పేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని సినీనటుడు రాజా అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ 180 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వైఎంసీఏ, లయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో శనివారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీనటుడు రాజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ జయకర్ డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## 12 ఏళ్లుగా మట్టి వినాయకుడికి పూజలు

అమీర్‌పేట: అమీర్‌పేట శ్రీరామ్‌నగర్ కాలనీలో 12 ఏళ్లుగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం అభినందనీయమని ఎస్ఆర్‌నగర్ ఏసిపి పి.వెంకటరమణ అన్నారు. కాలనీ ప్రతినిధులకు ఆయన చేతుల మీదుగా శనివారం జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సత్కరిస్తున్నారు. కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు ఆర్.సి.కుమార్, కాలనీ ప్రతినిధులు ఆంజనేయులు,సతీష్,చెన్నయ్య, నాగేంద్రమ్మ,పాల్గొన్నారు.


కాలనీ ప్రతినిధులకు జ్ఞాపిక అందజేస్తున్న ఏసీపీ

## 22న బేగంపేట ఎన్‌బీటీనగర్ ఎన్నికలు


బేగంపేట ఎన్‌బీటీనగర్ నివాసితుల సమావేశం

సనత్‌నగర్: నియోజకవర్గంలోని బేగంపేట డివిజన్ పరిధిలోని పాటిగడ్డ ఎన్‌బీటీనగర్ ఎన్నికలను ఈ నెల 22న నిర్వహించనున్నారు. శనివారం కాలనీ ప్రతినిధులు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ప్రధానంగా ఇద్దరు అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంటుందని కాలనీ ప్రతినిధులు తెలిపారు.